

# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక



తీన్మార్ మెల్కొల్పు

చట్టం & న్యాయం లపై.....

తీన్మార్ తెలుగు దిన పత్రిక

తలపెట్టిన మెల్కొల్పు కార్యక్రమంలో

భాగస్వామ్యులు కావాలని అనుకునే వారు

రచనలు, కవితలు & వ్యాసాలు

-: ఈ క్రింది మెయిల్ కి పంపించగలరు :-

teenmaardesk@gmail.com



ములుగు | సంపుటి: 04 | సంచిక: 268 | పేజీలు : 8 | శనివారం 4 ఏప్రిల్ 2026 | వెల : 5-00

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad




## కొత్త పెన్షన్లకు ముహూర్తం

# ఖరారు

- జూన్ 2 నుంచి 2 లక్షల మందికి లబ్ధి
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచే పంపిణీ
- వార్షిక బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 233 కోట్ల ప్రత్యేక కేటాయింపు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్రంలో ఆసరా (చేయూత) పెన్షన్ల కోసం ఏళ్ల తరబడి దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. అర్హులైన మరో 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 2వ తేదీ (తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం) నుంచి ఈ కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ సమావేశాల్లో స్పష్టం చేశారు. నిధుల కేటాయింపు: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగా మంజూరు చేయనున్న 2 లక్షల పెన్షన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో రూ. 233 కోట్లు ప్రత్యేకంగా కేటాయించింది. భారీగా పెండింగ్ దరఖాస్తులు: రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో వృద్ధాప్య పింఛన్ల కోసం 4 లక్షలు, వితంతు మరియు ఒంటరి మహిళల కేటగిరీలో 3.5 లక్షలు, గీత-చేనేత కార్మికుల కోసం 3 లక్షలు, అలాగే దివ్యాంగుల విభాగంలో సుమారు 72 వేల - మిగతా 2లో

## తెలంగాణలో కాంగ్రెస్ హామీలన్నీ బూటకం



- కేరళ ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ
- సీఎం రేవంత్ కేరళ పర్యటన వేళ తీవ్ర విమర్శలు
- పొలిటికల్ టూరిస్టుల మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ తెలంగాణలో పొలిటికల్ హీట్ పెరిగింది. సీఎం రేవంత్ రెడ్డి కేరళ పర్యటనను లక్ష్యంగా చేసుకుంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అక్కడి ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర వాగ్దానాలు కేవలం ఏప్రిల్ ఫూల్ హామీలుగానే మిగిలిపోయాయని ఆయన విమర్శించారు. కేరళ విద్యావంతులైన పౌరులకు పెట్టింది పేరు అని ప్రశంసిస్తూనే ఎన్నికల సమయంలో వచ్చే పొలిటికల్ టూరిస్టుల మాటలు నమ్మవద్దని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ - మిగతా 2లో



### రేవంత్‌కు కేరళ సీఎం విజయన్

## స్ట్రాంగ్ కౌంటర్

- 'మోడీ బ్రదర్స్' వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం
- బుల్డోజర్లతో ఇళ్లు కూల్చే మీరు మాకు నీతులు చెబుతారా..?
- అవినీతి రహిత రాష్ట్రాల్లో కేరళదే అగ్రస్థానం
- జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని మీరు మాకు పాఠాలు చెప్పొద్దు

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

కేరళంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఈ క్రమంలో యూడీఎఫ్ తరపున ప్రచారం చేయడానికి వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం పినరయి విజయన్‌పై చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. వీటికి పినరయి విజయన్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా సమాధానమిచ్చారు. కేరళలో - మిగతా 2లో

### రెండో విడత రైతు భరోసాకు


## ముహూర్తం ఖరారు

- ఖాతాల్లోకి రూ. 2,650 కోట్లు
- నెలాఖరు కల్లా 5 ఎకరాలు పైబడిన వారికి పంపిణీ
- ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం



**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 - మిగతా 2లో



## త్వరలో తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు

### ఏప్రిల్ 10-12 మధ్య విడుదలయ్యే అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 10 నుంచి 12వ తేదీల మధ్య - మిగతా 2లో

## ఢిల్లీలో చైనా సీసీ కెమెరాల తొలగింపు

- జాతీయ భద్రతే లక్ష్యంగా సర్కార్ కీలక నిర్ణయం
- డేటా చౌర్యానికి ఆస్కారం ఉందన్న అనుమానాలు
- తొలి దశలో 50 వేల కెమెరాల తొలగింపు
- వాటి స్థానంలో స్వదేశీ పరికరాల ఏర్పాటు



**న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

ఢిల్లీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరవ్యాప్తంగా గతంలో అమర్చిన సీసీ కెమెరాల్లో చాలా భాగాన్ని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ భద్రతకు ముప్పు ఉండే అవకాశాలు ఉన్నాయని భావిస్తూ ఈ చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియను ప్రజా పనుల శాఖ మంత్రి పర్వేష్ సాహిబ్ సింగ్ ప్రారంభించారు. దశలవారీగా కెమెరాలను తొలగించి వాటి స్థానంలో సురక్షితమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీలో రెండు దశల్లో మొత్తం 2 లక్షలకుపైగా సీసీ కెమెరాలు అమర్చారు. మొదటి దశలో అమర్చిన - మిగతా 2లో

### భాగ్యనగరంలో వైభవంగా

## "హనుమాన్ జయంతి శోభాయాత్ర"



## జనాభా లెక్కల ఏర్పాట్లు పరిశీలించిన డైరెక్టర్




**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

శుక్రవారం భారతి హోలికేరి, డైరెక్టర్ జనాభా లెక్కల అధికారి హైదరాబాద్ గారు జిల్లాలో జరుగుచున్న జనాభా లెక్కల ఏర్పాట్లు పరిశీలించారు. ఇందులో భాగంగా మండల స్థాయి మాస్టర్ శిక్షణ అధికారుల సమావేశానికి హాజరు కావడం జరిగినది. శిక్షణ పొందుతున్న అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనాభా లెక్కల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధముగా నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణన చేయాలని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణాంకాలు కీలకంగా ఉంటాయన్నారు. ఈ గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ల ను ఉపయోగించి ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్ ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. జనాభా లెక్కల గణనలో మండల స్థాయి శిక్షణ ఆదికారులకు తగిన సూచనలు చేసి, శిక్షణను సద్వినియోగం చేసుకొని తిరిగి వారు మండలలోని ఎన్యుమరేటర్లు మరియు సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చి జనాభా లెక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## దొడ్డి కొమరయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దొడ్డి చూపిన ధైర్యం, అంకిత భావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహనీయుల మార్గంలోనే మనదరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, యాదవ సంఘ జిల్లా అధ్యక్షులు మేకల సంపత్, మరియు సదానందం, సతీష్, యాదవ మరియు కురుమ సంఘ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డి కాలనీ వాస్తవ్యులు బానోతు స్వరూప రాజు నాయక్ ల కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మరియు రేగొండ మండలం, రామన్న గూడెం తండా వాస్తవ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు బాలు నాయక్ వినోద కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధూవరులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆశీర్వధించారు.

# ముంచుకొస్తున్న అక్రిడేషన్ గడువు

**అక్రిడేషన్ కోసం అగ్రిమెంట్ పత్రమా**

**జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి**

**యజమాన్యాల అనుమతి పత్రం కోసం అక్రమ వసూళ్లు**

**కొత్త జీవోలతో జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం**




**మహబూబునగర్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు న్యాయంగా ఇవ్వవలసిన అక్రిడేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచినా కూడా అక్రిడేషన్ కార్డుల పంపిణీలో అవస్థలు అష్ట కష్టాలకు జర్నలిస్టులను గురిచేస్తుందని రాష్ట్రంలోని యావత్తు జర్నలిస్టు లోకం కన్నెర్ర చేస్తుంది. 1995 ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందిస్తూ అక్రిడేషన్ కార్డులతో పాటు ఇంటి స్థలాలు హెల్త్ కార్డులను మంజూరు చేసి ప్రత్యేకంగా ఒక జీవోను విడుదల చేశారని అప్పటి ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పట్టు అన్ని సమస్యలను అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చేసిందని ఆ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని జర్నలిస్టులు సూచిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టులు అనేక కష్టాలకు నష్టాలకు గురయ్యారని కానీ ఈ మధ్యకాలంలో గత 2023 సంవత్సరంలో మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు జర్నలిస్టుల పట్ల కపట ప్రేమ చూపించి హామీల వర్షం కురిపించి గెలిచిన తర్వాత జర్నలిస్టుల పట్ల చిన్నచూపు చూస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డుల కోసం ఆన్లైన్ లో ఈనెల 6 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జీవో జారీ చేసినా కూడా అందులో కూడా అనేక కండిషన్లు షరతులు సాధ్యం కానీ డిమాండ్లు పొందపరచినట్లు జర్నలిస్టులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల కమిషనర్ ఇచ్చిన గడువు దగ్గర ముంచుకొస్తుందని ఇప్పటివరకు యాజమాన్యాలు జర్నలిస్టులకు గుర్తింపు అనుమతి పత్రాలు ఇవ్వడంలో జాప్యం చేస్తూ ఒక్కొక్క అక్రిడేషన్ కార్డుకు 30,000 నుంచి 40 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని పలువురు జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. పత్రికల్లో పని చేయకపోయినా డబ్బులు తీసుకొని యాజమాన్యాలు పత్రికలో పనిచేస్తున్నట్లు అనుమతి పత్రాలు గుర్తింపు పత్రాలు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొంతమంది సర్కులేషన్ పత్రికా యాజమాన్యాలు ఏకంగా జర్నలిస్టుల దగ్గర అగ్రిమెంట్ పత్రాలు బాండ్ పత్రాలు రాయించుకుంటున్నట్టు తెలుస్తుంది. సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు అడ్వర్టైజ్మెంట్ తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నట్లు కూడా కొంతమంది జర్నలిస్టులు చెప్పుకోలేక దిగమింగుతున్నారు. సర్కులేషన్ పత్రికల పరిస్థితి ఈ విధంగా ఉంటే ఆన్లైన్ చిన్న పత్రికల పరిస్థితి మరింత అద్వానంగా అగమ్య గోచరంగా తయారైంది. చిన్న పత్రికల పట్ల చిన్నచూపు చూస్తూ అక్కడేషన్ కార్డుల విషయంలో చిన్న పత్రికలకు చోటు లేకుండా ప్రభుత్వం అణుచివేస్తుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు క్షణాలలో చేరవేస్తున్న చిన్న పత్రికలు, యూట్యూబ్ ఛానల్, ముందు వరుసలో ప్రథమ స్థానంలో ఉన్నాయని అలాంటి చిన్న పత్రికలపై చానళ్లు పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న మెతక వైఖరి వెంటనే ఉపసంహరించుకోవాలని పలువురు జర్నలిస్టు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాక కొంతమంది చెంచాగిరి చెక్కభజన బ్రోకరిజం చేసిన వాళ్లకు అక్రిడేషన్ కార్డులు దక్కుతున్నాయని. ఇప్పటివరకు అక్రిడేషన్ కార్డులకు సంబంధించి జిల్లా కమిటీలు పూర్తి కాలేదని అయినా కూడా ఏప్రిల్ 6 చివరి తేదీగా ప్రకటించడం పట్ల అనేకమంది జర్నలిస్టులు అయోమయంలో పడ్డారు. ఒకపక్క అక్రిడేషన్ కార్డులు మరోపక్క జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు వంటి ప్రధాన సమస్యలు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పెండింగ్ లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించకపో ప్రభుత్వంపై జర్నలిస్టు లోకం కలంతో గళం తో బుద్ధి చెప్పగ తప్పదని పలువు జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం స్పందించి అక్రిడేషన్ కార్డుల దరఖాస్తు చివరి పొడిగించి న్యాయంగా జర్నలిజం వృత్తిలో నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కార్డులు ఇవ్వాలని కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వ్యక్తిగత వ్యాపారాల కోసం కార్డులు తీసుకొని జల్సా చేయడం వల్లనే మిగతా జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అంటున్నారు. జిల్లా కలెక్టర్లు సమగ్రంగా విచారణ చేసి అక్రిడేషన్ కార్డులను జారీ చేయాలని అప్పుడే నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అవినీతిపై ఏసీబీ కొరడా

**వరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుపై దాడులు.. భారీగా అక్రమాస్తుల గుర్తింపు**

**అధికారుల ఇళ్లపై ఏకకాలంలో దాడులు.. రూ. 42 లక్షల అక్రమ లావాదేవీలు గుర్తింపు**







**వరంగల్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు కొరడా ఝుళిపించారు. రిజిస్ట్రేషన్ల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారన్న పక్కా సమాచారంతో హన్మకొండలోని వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు, ఆ శాఖ అధికారులకు చెందిన ఖమ్మంలోని ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గురువారం ప్రారంభమైన ఈ తనిఖీలు శుక్రవారం వరకు ఏకధాటిగా కొనసాగాయి. ఈ దాడుల్లో కళ్లు చెదిరే అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. సబ్ రిజిస్ట్రార్ కు చెందిన ఖమ్మంలోని నివాసంపై ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. డాక్యుమెంట్ రైటర్లు, సబ్ రిజిస్ట్రార్ల మధ్య సుమారు రూ. 42 లక్షల మేర అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు.

**భారీగా పట్టుబడిన నగదు, ఆభరణాలు:**

అధికారుల ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పెద్ద ఎత్తున అక్రమాస్తులు బయటపడ్డాయి. ఇళ్లలో సోదాలు చేయగా.. లెక్కల్లో చూపని రూ. 24 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా 819 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి, రూ. 30 లక్షల విలువైన



ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాలను సీజ్ చేశారు. ఈ భారీ దాడుల్లో వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన ఏసీబీ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.

## క్రికెట్ లీగ్ కార్యక్రమానికి హాజరైన టీఆర్పీ పార్టీ అధ్యక్షులు రవి పటేల్

**ఘనపూర్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలంలోని రూరల్ బుర్రకాయల గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న బుర్రకాయల గూడెం క్రికెట్ లీగ్ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ను ఆర్గనైజర్లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి పటేల్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఘనపూర్ మండల యువత తనపై చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టీ -10 టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను నియమించడం గర్వకారణమని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న యువ క్రికెట్ క్రీడాకారులను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో ఆడి భవిష్యత్తులో మంచి అవకాశాలు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, సింగరేణి కార్మిక విభాగం అధ్యక్షులు అనంతుల సంపత్ బొట్టు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు



గండు కరుణాకర్, జిల్లా నాయకులు వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

